## రాజ్యసభ

మొదటి పేజీ తరువాయి

ఆయనకు సంబంధం లేదు. నేరుగా అధిష్టానమే నిర్ణయం తీసుకున్నది. పరాయి రాష్ట్రాల వారు రాజ్యసభకు పోటీ చేయడం అన్యాయం అని ప్రముఖ పాత్రికేయుడు కులదీప్ సింగ్ సుప్రీం కోర్టులో వేసిన కేసు విచారణలో వున్నప్పటికీ అధిష్టానం ఇటువంటి నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర కాంగ్రెస్ వాదులను కలత పెడుతున్నది. తొమ్మిదేళ్ల పాటు పార్టీ కోసం వీధి పోరాటాలు చేసిన వారిని కాదని, ఎక్కడో ఢిల్లీలో కూర్చుని సుఖంగా గడిపే వారికి వచ్చిన అవకాశాలన్నీ ఇవ్వడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ వాదులలో తీవ్ర అసంతృప్తి నెలకొంటున్నది. పుండు మీద కారం చల్లినట్లు టిఆర్ఎస్ మంత్రివర్గాలు వీరిని మరీ ఆవేదనకు గురి చేస్తున్నాయి. రాజ్యసభ సీట్లు సరే - కనీసం ఢిల్లీలోనైనా పార్టీకి వుపయోగ పడే వారికి ఇచ్చారు; టిఆర్ఎస్ పట్ల అంత ఆప్యాయత చూపడానికి కారణం ఏమిటి అన్నది ప్రశ్న.

అధిష్టానం తీసుకుంటున్న ఈ నిర్ణయాల పట్ల ముఖ్యమంత్రి మౌనంగా వుండి పోవడం పట్ల కాంగ్రెస్ వాదులలో ఆగ్రహం పెల్లుబుకుతున్నది. ఆయన కనీస స్థాయిలో కూడా ఈ ఏకపక్ష ధోరణిపై వ్యతిరేకతను అధిష్టానానికి తెలుపక పోవడం అన్యాయం అన్నది వారి వాదన. దీనివల్ల తమకు కేవలం పదవులు మాత్రమే నష్టం; రాజశేఖరరెడ్డి గారికి ఏకంగా ప్రభుత్వ నిర్వహణే ప్రమాదం అన్నది వీరి భావన. అయితే ముఖ్యమంత్రి అధిష్టానంతో పేచీ పెట్టుకునే పరిస్థితిలో లేరు. పైపెచ్చు ఆయన్ను నమ్ముకుని ఇంతకాలం అన్ని రకాలుగా వుపయోగపడిన కొందరు సన్నిహిత మిత్రులకు రాజ్యసభ అవకాశాలు రాకపోవడంతో - వారంతా ఆయన మీద గుర్రు గుర్రు అంటున్నారు. ఒక ప్రక్క ఇటువంటి అంతరంగికులు, మరొక ప్రక్క ప్రత్యర్థులు కలిసి తనపై దాడికి సమాయత్తం కానుండడం రాజశేఖరరెడ్డి గారిని కలవర పరుస్తున్నది. కాని ఇప్పట్లో ఆయన చేయగలిగింది ఏదీ లేదు.

ఈ ప్రతిపాదన ఆచరణకు వస్తే తాను ప్రభుత్వాన్ని నడపడం కష్టం అవుతుందని ఆయన గట్టిగా వాదించివుంటే సోనియా సైతం అంత తొందరపడి హామీ ఇచ్చి వుండేది కాదేమో.

ఏది ఏమైనా టిఆర్ఎస్ మంత్రులను రాష్ట్ర ప్రభుత్వంలో చేర్చుకోవడం కాంగ్రెస్ పార్టీకి కాకుండా, ఆంధ్ర ప్రాంతం ప్రయోజనాలకు కూడా తీవ్ర భంగకరం అవుతుంది. రాష్ట్ర కాంగ్రెస్ వాదులందరూ ఢిల్లీకి వెళ్లి అయినా సరే ఈ ప్రమాదం తప్పించడం. అవసరం.

## రైతుల విలవిల

5వ పేజీ తరువాయి

దాడు. అయితే ఎమ్మార్వో దీనికి సంబంధించిన పట్టా అదుగో ఇస్తా; ఇదిగో ఇస్తానంటూ తిప్పుకుంటున్నాడట. ఎలాగు భూమి తనదే కదా అనుకుని రామయ్య ఆరువేలు అప్పు చేసి మరీ ఆ పొలానికి మరమ్మతులు చేయించుకున్నాడు. తీరా ఇప్పుడు ఎమ్మార్వో మాట మార్చి తనపై రాజకీయ నాయకుల వత్తిడి వస్తోందని, పట్టా ఇవ్వలేనని అనడంతో అతను న్యాయం కోసం సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించాడు.

## తొలిరోజే పాఠశాలలకు అయ్యోర్ల డుమ్మా

వడ్డించే వాడు మనవాడు అయితే ఎక్కడ కూర్చున్నా పరవాలేదన్నట్లుగా కొందరు టీచర్లు ఎంఇఓ అలసత్వంతో తొలిరోజే పాఠశాలలకు డుమ్మా కొట్టిన సంఘటన బుచ్చిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే రాష్ట్ర వ్యాప్తంగా 14తేది స్కూళ్లు ప్రారంభమైన సంగతి అందరికీ తెలిసిందే. ఏ టీచరు అయినా ప్రారంభం రోజు తప్పని సరిగా పాఠశాలలకు హాజరు కావాలి. కాని బుచ్చిలో పాఠశాలలు ప్రారంభమైన రోజు కొందరు టీచర్లు బడులను ఎగ్గొట్టి వారి సొంత స్కూలు, కాలేజిలలో అడ్మిషన్లు చూస్తూ బిజీగా వుండటం కనిపించింది. ఇదేమని జమీన్ రైతు విలేకరి ఎంఇఓను అడిగితే వారంతా ప్రతి రోజు విధులకు హాజరవుతారు. ఒక్క రోజు పోకపోతే ఏమవుతుందని ఎదురు ప్రశ్నించారు. ప్రైవేటు కాలేజీలు, స్కూళ్ల దగ్గర డబ్బులు తీసుకొన్నందుకు ఆ మాత్రం వారికి మద్దతుగా మాట్లాడక పోతే ఎలా?



పెళ్లకూరు మండలం పాలచ్చూరు గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న చదువుల మంత్రి రాజ్యలక్ష్మి, ప్రక్కన జిప. ఛైర్మన్ చెంచలబాబు, మాజీ కలెక్టర్ అనంతరాము, నాయుడుపేట సర్పంచ్ విజయభాస్కరరెడ్డి వున్నారు.

## అభాసుపాలు

మొదటి పేజీ తరువాయి

వుంటే చిన్న పిల్లలు మారం చేస్తే తాయిలం పంచినంత సులభంగా పదవులు పంచుతారా? నిర్ణయాలు తీసుకుంటారా? తాము తీసుకునే నిర్ణయాలు 8కోట్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తాయన్న స్పృహ కూడా ఢిల్లీ పెద్దలలో వుండడం లేదు. అదే వుంటే - ఎవరితోనూ సంప్రదించకుండా, సంబంధితులతో సలహా పడకుండా, నిపుణులతో మాట్లాడకుండా, అనుభవజ్ఞులతో చర్చించకుండా ప్రత్యేక తెలంగాణా హామీ రాష్ట్రపతి ప్రసంగంలో చేరుస్తారా? అంత పెద్ద నిర్ణయం చిన్నపాటి ఆలోచన కూడా లేకుండా తీసుకున్న వారికి, ఆరు మంత్రి పదవులు ఇప్పించడం పెద్ద లెక్కలోని విషయమా చెప్పండి?

ఢిల్లీ పెద్దలకు లేకుంటేపోయింది, కనీసం రాజశేఖరరెడ్డి గారైనా ఆలోచన వద్దా? టిఆర్ఎస్ సభ్యులకు అడిగినన్ని మంత్రిత్వాలు, ఇతర పదవులు ఇచ్చినందువల్ల కలిగే రాజకీయ ప్రమాదాన్ని సోనియాగాంధీకి వివరించడంలో ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమైనట్లే లెక్క,



# పెద్దకర్మ





న జాయతే మ్రియతే వా కదాచి న్నాయం భూత్వా భవితా వా న భూయః|
అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే॥

ఆత్మ పుట్టునదికాదు, మరణించునదికాదు. ఒకప్పుడుండి మరియొకప్పుడు లేకపోవునదికాదు. పూర్వము లేనిదై యిపుడు నూతనముగ వచ్చునదియుకాదు. ఆత్మ నిత్యమైనది. శాశ్వతమైనది పురాతనమైనది. దేహము చంపబడినను, ఆత్మ చంపబడదు. -గీత.

మా తండ్రి

## కె. ఈశ్వరయ్య నాయుడు గారు

తే 12.6.2004 ది శనివారం ఉదయం పరమపదించినారు. వారి

## పెద్దకర్మ

తే 24.06.04 ది గురువారం నెల్లూరు హరనాథపురంలోని మా స్వగృహమునందు జరుగును.

బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

**కె.వి.రత్నం**
ఫౌండర్ డైరెక్టర్

**కొల్లిపాటి తులశమ్మ (భార్య)**
మరియు
కుటుంబసభ్యులు

**రత్నం విద్యాసంస్థలు**
హరనాథపురం, నెల్లూరు-2.